

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం 14-12-2023 పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


ప్రతిభావంతులను వెలికి తీసేందుకే

## ఆడుదాం ఆంధ్రా..!

**ఎన్ఏడీలో ర్యాలీని ప్రారంభించిన వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి**

**ప్రత్యేక ఆకర్షణగా ఆకట్టుకున్న క్రికెటర్ అంబటి రాయుడు**



**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :** క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎన్ఏడీ జంక్షన్‌లో బుధవారం ఆడుదాం ఆంధ్రా బైక్ ర్యాలీని రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, క్రికెటర్ అంబటి రాయుడు తదితరులు హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆటల్లో మెరికల్లాంటి కుర్రాళకు మరింత భవిష్యత్తును అందించాలనే ఉద్దేశ్యంతోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గుర్తింపు లేని క్రీడాకారులకు ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు అవకాశం కలుగుతోందన్నారు గ్రామీణ స్థాయిలో అయితే వారిలో ప్రతిభకు తగ్గ ఫలితం ఉండేలా మరిన్ని క్రీడల్లో తర్ఫీదునిచ్చి ఉన్నత రంగాల్లో రాణించేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి మద్దతుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్ ఆధ్వర్యంలో ఎన్ఏడీ జంక్షన్ నుండి కైలాసపురం డీఎల్బీ గ్రౌండ్స్ వరకు బైక్ లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదన్నారు. అలాంటి వారందరినీ ప్రోత్స హించాలనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించాంన్నారు. ఈ కార్యక్రమం వలన ఇప్పటివరకు గుర్తింపు లేని క్రీడాకారులను, గ్రామీణ స్థాయిలో గల ప్రతిభను వెలికి తీసి వారిని అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ప్రముఖ క్రికెట్ క్రీడాకారులు అంబటి రాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీ అనంతరం డీఎల్బీ గ్రౌండ్స్ లో అమర్ లెవెన్స్ - కేకేఆర్ లెవెన్స్ మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన టి10 మ్యాచ్ లో కేకేఆర్ లెవెన్స్ విజయం సాధించారు.



టీడీపీ అధికారంలోకి వస్తే

# బీసీ రక్షణ చట్టం తెస్తాం

**➡64 మంది బీసీ నేతలను చంపేశారు➡26 వేల బీసీలపై కేసులు బనాయించారు.**

**➡యువగళంలో బీసీ నేతలతో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :** బీసీ రిజర్వేషన్లను 10 శాతం తగ్గించిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి అని బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఒక్క టీడీపీ మాత్రమేనని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం కార్యక్రమంలో భాగంగా బుధవారం పాయకరావుపేట నియోజకవర్గం పెనుగొల్లులో బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్ మాట్లాడుతూ పాయకరావుపేట పౌరుషాలపేటగా అభివర్ణించారు. స్థానిక ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పుడూ మర్చిపోలేనన్నారు. అలాగే బీసీలకు పుట్టినిల్లు టీడీపీ అని బీసీలకు న్యాయం టిడిపి తోనే సాధ్యమన్నారు. బీసీలకి రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆరేనని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. స్థానిక సంస్థల్లో బీసీలకి రిజర్వేషన్ కల్పించడంతో పాటు, బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఒక్క టిడిపి మాత్రమేనని గుర్తు చేశారు. ఆదరణ పథకం అమలు చేసింది చంద్రబాబు అని, కీలకమైన పదవులు బీసీలకి ఇచ్చింది కూడా టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. నా బీసీ, నా ఎస్సీ అంటూ జగన్ మాయ మాటలు చెప్పాడని, ఎస్సీ బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేయడంతో పాటు బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ఘనుడు సీఎం జగన్‌రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. టీడీపీకి బీసీలు వెన్నెముక లాంటి వారు అన్న జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీల వెన్నుముక విరగ్గొట్టాడన్నారు. గొర్రెల కొనుగోలు కోసం జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడం లేదని, టిడిపి హయాంలో తమకు గొర్రెల కొనుగోలు కోసం సబ్సిడీ రుణాలు ఇచ్చేవారని బీసీ ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. తమకు గొర్రెల పెంపకం కోసం బంజరు భూములు కేటాయించాలని, చంద్రన్న భీమాను జగన్ ప్రభుత్వం ఎత్తేసిందని, చేతి వృత్తులు చేసుకునే తాము ప్రమాదాలకు గురైతే కుటుంబం అనాధ గా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులను పట్టించుకోవడం లేదని, చెట్ల పై నుండి పడిపోయి ఎవరైనా చనిపోతే కుటుంబానికి ఎటువంటి సాయం అందించడం లేదన్నారు. మత్స్యకారులకు జగన్ అనేక హామీలు ఇచ్చి మోసం చేసాడని, స్థానిక బంగారమ్మపాలెంలో నేవీ భూముల సమస్య పరిష్కారం చేస్తానని చెప్పి జగన్ మోసం చేశాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పోలీసుల పహారాలో చేపల వేట కి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. చేనేత కార్మికులను జగన్ నట్టేట ముంచేశారని, ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదని, వీవర్స్ సొసైటీని జగన్ నిర్వీర్యం చేసారన్నారు. సగర కులస్తులకు సర్టిఫికేట్లు ఇవ్వడానికి కూడా జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని, బీసీ కమ్యూనిటీ హాల్స్ జగన్ ప్రభుత్వం నిర్మించడం లేదన్నారు. పౌల్ట్రీ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, విద్యుత్ ఛార్జీలు, మేత రేటు విపరీతంగా పెరిగిపోయి రైతులు నష్టాల్లో పీకల్లోతు మునిగిపోయారని టీడీపీ పాలనలో 5 కేటగిరీల్లో పౌల్ట్రీ రైతులకు సాయం అందేదన్నారు. ఇవన్నీ ఎత్తేసి జగన్ మమ్మలని భాదేస్తున్నాడని దుయ్యబట్టారు.

**బీసీ రక్షణ చట్టం తెస్తాం..!**

టీడీపీ ప్రభుత్వం రాగానే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీనిచ్చారు. వారి న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని హామీ ఇస్తున్నానన్నారు. అమ్మ మిగతా 2లో

## యువనేత లోకేష్‌తో అన్ని వర్గాల ప్రజలు మాటా మంతీ..!

**పోలీసులకు అన్యాయం చేసిన జీవోలను రద్దు చేస్తాం-మత్స్యకారులకు అండగా ఉంటాం-దారి పొడవునా జన నీరాజనం**

విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :టీడీపీ యువగళం కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావు పేట, ఎలమంచిలి నియోజక వర్గాల మీదుగా టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర సాగింది. పాయకరావుపేట నియోజకవర్గం సరిపల్లిపాలెం వద్ద మత్స్యకారులు యువనేత లోకేష్ ను మిగతా 2లో

## ఉత్తర కోస్తాలో కిడ్నీ రోగాలు అధికం



**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం, డిసెంబర్ 13. ఉత్తర కోస్థలో ఉన్న వాతావరణ పరిస్థితులు వల్ల ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్నాయని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు తాతపూడి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో నిర్మించిన కిడ్నీ హాస్పిటల్ ను ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రారంభిస్తున్న నేపథ్యంలో డాక్టర్ రవిరాజును ఈ కార్యక్రమంకు హాజరు కావాలని ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ సందర్భంగా కిడ్నీ వ్యాధులపై తన పరిశోధనలను బుధవారం విశాఖపట్నంలో మీడియాకు విడుదల చేశారు. క్రానిక్ కిడ్నీ డిసీజ్ అనేది ప్రపంచవ్యాప్తంగా 10శాతం జనాభాను ప్రభావితం చేసే ఒక ప్రగతిశీల పరిస్థితి మరియు ఇది 21వ శతాబ్దంలో అనారోగ్యం మరియు మరణాల యొక్క అత్యంత ప్రముఖ కారణాలలో ఒకటిగా ఉద్భవించింది. కొత్తగా ఉద్భవించిన దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి తెలియని ఎటియాలజీ .గత మూడు దశాబ్దాలలో ప్రపంచవ్యాప్తంగా అనేక ఉష్ణమండల వ్యవసాయ కమ్యూనిటీలలో వేలాది మంది ప్రాణాలను బలిగొంది. సీకేడీ(క్రానిక్ కిడ్నీ డిసీజ్ )అనేది హైపర్‌టెన్షన్, డయాబెటిస్, గ్లోమెరులోనెఫ్రిటిస్ లేదా జన్యు మూత్రపిండ వ్యాధి. ఎటువంటి ప్రమాద కారకాలు లేకుండా మూత్రపిండాల వ్యాధి యొక్క ఒక రూపం. ప్రపంచవ్యాప్తంగా అనేక సీకేడీ హాట్ స్పాట్‌లు గుర్తించబడ్డాయి మరియు ఇది ప్రపంచ ఆరోగ్య సమస్యగా గుర్తించబడింది. ఈ ఎంటిటీ 1990లలో సెంట్రల్ అమెరికా దేశాలు మరియు శ్రీలంకలో డాక్యుమెంట్ చేయబడింది. 1990వ దశకం చివరిలో, కింగ్ జార్జ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగానికి వస్తున్న చాలా మంది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి రోగులు ఉద్దానంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాకుళంలోని ఉత్తర తీర మండలాలకు చెందినవారని గమనించడమైంది. ఈ ప్రాంతంలో పుష్కలంగా పచ్చని జీడి తోటలు మరియు కొబ్బరి తోటలు (ఉద్యానవనం) ఉన్నందున ఈ మండలాలకు ఉద్దానం అని పేరు వచ్చింది. ఈ మండలాల్లో చాలా మంది వ్యవసాయ కూలీలుగా పొలాల్లో పనిచేస్తున్నారు. ఈ మిగతా 2లో

## మార్గశిర మహోత్సవాలకు అంతా సిద్ధం

**జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :** అమ్మలకన్న అమ్మ ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ పూజా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం కార్య నిర్వహణ అధికారిని కె శిరీష, ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొల్లి సింహాచలం ఎమ్మెల్యే వాసుపల్లి కి కండువా వేసి స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాలు ఉద్దేశించి మాట్లాడుతూ ఆలయ అధికారులు, ట్రస్ట్ సభ్యుల సమన్వయంతో ఏర్పాటులన్ని చక్కగా చేశారని కొనియాడారు. ఇలానే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అమ్మవారి దర్శనాన్ని కల్పించాలని కోరారు. లక్షల సంఖ్యలో భక్తులు అమ్మవారిని మిగతా 2లో



## చెరువులను చుట్టేస్తున్నారు..

**-కనుమరుగవుతున్న చెరువులు**

**నరసన్నపేట, డిసెంబర్13, మేజర్‌న్యూస్:** భావితరాల భవిష్యత్తు, జీవుల మనుగడ, ప్రకృతి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, గ్రామాల, పట్టణాల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పూర్వీకులు ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ చెఱువుల నిర్మించి వాటిని పరిరక్షించేవారు. చెఱువు మానవ మనుగడలో గ్రామ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించేది. అటువంటి చెఱువులు, పాలకులు అధికారులు నిర్లక్ష్యం, ఆక్రమణదారులకు తోడ్పడుతూ చెరువులన్నీ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. నరసన్నపేట పట్టణ నడిబొడ్డున ఉన్న రాజుల చెరువు కాలగర్భంలో కలిసిపోతుంది. కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చెరువు ఆక్రమణలతో కుచించిపోయింది. జామియా మసీదు పక్కన ఉన్న చెరువులో రోడ్డు వేసి మరి ఆక్రమణకు గురి చేశారు. ప్రస్తుతం బొరిగివలస కాలనీ పరిసరాలలోని సాంబశివ చెఱువు గట్టు ఆక్రమణల గురవుతూనిర్మాణాలు చేస్తున్నా, గ్రామ సచివాలయం పక్కనే అక్రమ నిర్మాణము, ఆక్రమణలకు గురవుతున్న అటు సచివాలయ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు గానీ తలెత్తి చూడడం లేదు. ఎవరో ఫిర్యాదు చేస్తే హడావుడి చేసి, ఆ తరువాత ఆక్రమణదారులకు సహకరిస్తున్న సంఘటనలే అధికం. చెఱువుగట్టులను ప్రభుత్వ అధికారులే భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం. అక్కడ పక్కాభవనాలు నిర్మాణాలు జరిగిపోవడం శరవేగంగా జరిగిపోతుంది. ప్రభుత్వ ఆస్తులను చెఱువులను పరిరక్షించవలసిన అధికారుల తాత్సర్యం తో విలువైన భూములు అన్యాక్రాంతమైపోతున్నాయి. నరసన్నపేట నియోజకవర్గంలోని పోలాకి మండలం తలసముద్రం గ్రామంలో చెరువులోనే రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన అధికారులు, చెఱువు అనే సంగతే మరిచినట్టున్నారు. గ్రామంలోని హరిజన వీధి పరిసర ప్రాంతాలలో పూర్వీకుల నిర్మించిన చెఱువును మిగతా 2లో



## జనవరి 5 న ఓటర్ల తుది జాబితా

**జిల్లా రెవెన్యూ అధికారి ఎస్డి అనిత**



**విజయనగరంబ్యూరో, డిసెంబర్ 13,మేజర్‌న్యూస్:** మార్పులు, చేర్పుల అనంతరం ఓటర్ల తుది జాబితా జనవరి 5 న వెలువడుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్డి అనిత చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డియార్వో అనిత మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వివిధ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 9 తో గడువు ముగిసిందని చెప్పారు. వాటి పరిశీలన ఈ నెల 26 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. మార్పులు, చేర్పుల అనంతరం 5 వ తేదీన తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. అయితే అర్హత ఉన్న వారు ఓటు హక్కు పొందేందుకు మాత్రం ఫారం 6 ను నేరుగా గానీ, ఆన్లైన్ లో గానీ ఇప్పుడు కూడా ఇవ్వ వచ్చునని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వాటిని పరిశీలించి, నామినేషన్లకు పది రోజుల ముందు ప్రచురించే అనుబంధ జాబితాలో చేర్చడం జరుగుతుందని వివరించారు. పేర్ల తొలగింపునకు సంభందించి, ఇప్పటికే సంభందిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని డియార్వో తెలిపారు. ఈ సమావేశంలో ఇఆర్వోలు వెంకటేశ్వర్రావు, సుదర్శన దొర, నూకరాజు, సుధారాణి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ శ్రీకాంత్, సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, కుటుంబరావు, దయానంద్, సోములు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి

**పార్వతీపురం టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర**



**పార్వతీపురం,డిసెంబర్13,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోనాల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డు ఇందిరా కాలనీలో పార్టీ మొదటి దశ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలపై స్పష్టత ఇస్తూ వాటి ద్వారా ఏడాదికి ప్రతి కుటుంబానికి లక్ష పైబడి ఆర్థిక సహకారం అందుతుందన్న నమ్మకాన్ని కలిగిస్తూ ముందుకు పోయారు. ముఖ్యంగా తల్లికి వందనం పేరుతో ఏడాదికి 15000 రూపాయలు ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు దీపం పేరుతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం యువతకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రైతుకు ఏటా ఇరవై వేలు ఆర్థిక మిగతా 2లో

520లో 140 మంది

## నకిలీ జర్నలిస్టులే..!

**వారిని తొలగించాకే వీజేఎఫ్ ఎన్నికలు -కలెక్టరేట్ ముందు అక్రియేటెడ్ జర్నలిస్టుల నిరసనస్పందించిన కలెక్టర్ మల్లికార్జున, డీఐజీకి ఆదేశాలు**

విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :నకిలీ, అర్హత లేని వర్కింగ్ జర్నలిస్టలతో జరుగుతున్న వీజేఎఫ్ ఎన్నికల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని విశాఖ అక్రియేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించిన అనంతరం కలెక్టర్ మల్లికార్జునను కలసి నకిలీ ఓటరులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ మల్లిఖార్జున బుధవారం సాయంత్రానికి తనకు రిపోర్ట్ మిగతా 2లో



# బీసీ రక్షణ చట్టం తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఒడి, పెన్షన్ లాంటి పథకాలకు అయ్యే ఖర్చు బీసీల పేరు మీద రాస్తున్నారని దుయ్యబట్టారు. బీసీ మంత్రి కి 100 సార్లు సవాల్ చేశా ఎవరి హయాంలో బీసీలకు న్యాయం జరిగిందో చర్చకు సిద్ధమా అని... అటు నుండి సౌండ్ లేదన్నారు. బీసీ మంత్రి పేషీ లో జీతాలు ఇచ్చే దిక్కు లేదని, బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్ ని దారుణంగా వైసిపి నాయకులు చంపేశారన్నారు. అమర్నాథ్ గౌడ్ అక్క ను మా అమ్మ చదివిస్తున్నారని, బీసీ నేత నందం సుబ్బయ్య ని వైసిపి నేతలు ఘోరంగా హత్య చేశారని ఆరోపించారు. ఇప్పటి వరకూ 64 మంది బీసీ లను వైసిపి నాయకులు చంపేశారని, మరో 26 వేల మంది బీసీల పై అక్రమ కేసులు బనాయించారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లు పెంచుతామని హామీనిచ్చారు.

చంద్రన్న భీమా 5 లక్షల తో ప్రారంభించి 10 లక్షలకు పెంచుతామన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ బీసీ అయిన నన్ను 25 ఏళ్లకే ఎమ్మెల్యే చేసింది అన్న ఎన్టీఆర్ అని, బీసీలకి రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీ మాత్రమేనని చెప్పారు. సేవకులను ప్రజా ప్రతినిధులుగా మార్చింది, బీసీలకు ఆదరణ పథకం పెట్టింది చంద్రబా బునాయుడేనని, అయితే ఇప్పుడు బీసీలను నట్టేట ముంచింది, ఆదరణ పథకం రద్దు చేసింది జగన్ ప్రభుత్వమేనని ఆరోపించారు. టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట లో బీసీలు టిడిపి కి వెన్నుదన్ను గా ఉన్నారన్నారు. నియోజకవర్గం లో మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, జగన్ పాలనలో బీసీ లు అణిచివేతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## యువనేత లోకేష్‌తో అన్ని వర్గాల ప్రజలు మాటా మంతీ..!

(మొదటి పేజీ తరువాయి)

కలిసి వినతిపత్రం సమర్పించారు. మా నియోజకవర్గం మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సముద్రంలో వేటకు వెళ్లి చనిపోతే డెత్ సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు ఇబ్బందిపెడుతున్నారని పలువురు మత్స్యకారులు ఆవేదన వెళ్లగక్కారు. తుఫాను సమయంలో నష్టపోయిన బోట్లు, వలలకు పరిహారం అందడం లేదని, వేట నిషేధ కాలంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20వేలకు పెంచాలని కోరారు. హెటిరో కంపెనీ వ్యర్థ జలాల వల్ల సముద్రంలో మత్స్య సంపద నశించిపోతోందని, వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ప్రభుత్వ ఇళ్లు మంజూరు కావడం లేదని చెప్పారు. వీటిపై నారా లోకేష్ స్పందిస్తూ...మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788.38కోట్లు ఖర్చు చేశామని, వైసీపీ అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. చంద్రన్న బీమా ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకుంటామని, వేటకు వెళ్లి చనిపోయిన వారికి డెత్ సర్టిఫికెట్లను సకాలంలో అందించే చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

పోలీసులకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులు పంచిన యువనేత లోకేష్..!

యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సంధ్భంగా యువనేత లోకేష్ పోలీసులకు పలు హామీలు ఇస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. పోలీసు సోదరులకు జగన్ పాలన లో జరిగిన అన్యాయం సరి చేస్తామని , పోలీసులకు సరెండర్స్, టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారని, ఆఖరికి మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తామని, అలవెన్స్ యధాతధంగా ఇస్తామని లోకేష్ హామీనిచ్చారు. టిడిపి - జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జగన్ పాలనలో పోలీసులకు పెట్టిన బకాయిలు అన్ని చెల్లిస్తామన్నారు.

**లోకేష్ ను కలిసిన నర్సీపట్నం న్యాయవాదులు...!**

యలమంచిలి నియోజకర్గం పురుషోత్తమపురంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి బుధవారరి వినతిపత్రం సమర్పించారు. ఇటవీల ప్రభుత్వం పేద, బలహీనవర్గాల ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అమలులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టం సహజన్యాయ సూత్రాలకు విరుద్ధమైనదిగా పేర్కొన్నారు. భూవివాదాలను పరిష్కరించే అధికారాలను సివిల్ కోర్టుల పరిధిలో కాకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ లాక్కోవడం చట్టవిరుద్ధమని, చట్టవిరుద్ధమైన ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. దీనిపై నారా లోకేష్ మాట్లాడుతూ...జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యాయస్థానాలు, న్యాయవ్యవస్థను కించపర్చడం రివాజుగా మారిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్ రాయవరం మండలం బంగారమ్మపాలెం, కాపుల వాతాడ గ్రామ ప్రజలు తిమ్మాపురం అడ్డరోడ్డువద్ద యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## మార్గశిర మహోత్సవాలకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకుంటారని, వారితో పాటు ఈ ఏడాది 2024 ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నేతలు కూడా అమ్మవారి దర్శనానికి వస్తున్న సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఈ ఏడాది ఐదు గురువారాలు అమ్మవారికి మార్గశిర మహోత్సవాలు జరగనున్నాయని చెప్పారు.మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిని కే శిరీష మాట్లాడుతూ అమ్మవారి తొలి పూజ రాత్రి 12 గంటలకు ప్రారంభం కానున్నదని, రెండు గంటల నుండి పాల్గొననున్న అధిక సంఖ్యలో భక్తులకు క్యూలైన్లు తో పాటు అన్ని విభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజుల్లుతున్న అమ్మవారిని దర్శించుకొని భక్తులు తీర్థప్రసాదాలు అందుకోవాలని కోరారు.

## ఉత్తర కోస్తాలో కిడ్నీ రోగాలు అధికం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యపై తాము ఆసక్తిని పెంపొందించుకొని ఉద్దానంలో సీకేడీ యొక్క ప్రాబల్యం ఎక్కువగా ఉందో లేదో అధ్యయనం చేసాం. అయితే, ఇది సీకేడీ యొక్క తెలియని ఎటియాలజీని పోలి ఉందా, మధ్య అమెరికా మరియు శ్రీలంకలోని సీకేడీ యొక్క వివిధ హాట్ స్పాట్‌లలో ఈ తరహా వివరించబడింది. స్థానిక ప్రజల సహకారంతో ఉత్తర కోస్తాలోని శ్రీకాకుళం మండలాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి రక్త, మూత్ర నమూనాలను సేకరించి విశ్లేషణ చేశాం. దాదాపు 25-30శాతం రక్త నమూనాలలో క్రియాటినిన్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని మరియు పెద్ద సంఖ్యలో మూత్ర నమూనాలు ముఖ్యమైన ప్రోటీన్‌ను కలిగి ఉన్నాయని కనుగొన్నాము. ఉత్తర మండలాల్లో మరిన్ని వైద్య శిబిరాలు మరియు ఉద్దానం మండలాల్లో సీకేడీ ప్రబలంగా ఉన్నట్లు గుర్తించి అప్పట్లో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు డాక్టర్ రవిరాజు తెలిపారు

సహాయం ఇంటింటికి మంచినీరు పథకం తదితరాలు అమల్లోకి తీసుకొస్తూ ముఖ్యంగా రాష్ట్రంలో సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసి అప్పుల రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ను దేశంలో ఇతర రాష్ట్రాల కంటే మిన్నగా పారదర్శక పాలన అందిస్తారని చంద్రబాబుతోనే అది సాధ్యమవుతుందని గుర్తు చేశారు. ఒక్క అవకాశం పేరుతో జగన్మోహన్ రెడ్డికి పగ్గాలు అప్పగిస్తే రాష్ట్రం దివాలా కోరుతాను తీసిందని అప్పులు రాష్ట్రంగా మిగిలిందని అరకొర సంక్షేమ పథకాలు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనలో మోసపోయారని ఆక్షేపించారు. ఓసారి ఆ తప్పు చేయకుండా ప్రజలు విజ్ఞతతో తెలుగుదేశం పార్టీకి వెన్నంటి ఉండి గెలిపించాలని కోరారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో తెదేపా నాయకులు బార్నాల సీతారాం, గొట్టాపు వెంకట్ నాయుడు, పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గుండ్రెడ్డి రవికుమార్ పాలకొండ శేఖర్ బాబు, బుడితి శ్రీరామ్ కోరాడ నారాయణరావుపాల్గొన్నారు.

## చెరువులను చుట్టేస్తున్నారు...

(మొదటి పేజీ తరువాయి)

కొందరి స్వార్థం కోసం,ఆ ప్రాంతము లో భవన నిర్మాణాలకు అనుమతలిచ్చి నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం పునాదులు కృంగిపోతున్న స్థితికి వచ్చాయి. చెరువులో నిర్మాణాల వల్ల ఈ పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం ఆ చెరువు ప్రాంతం కనుమరుగు అయ్యింది.ఇలా చెప్పుకుంటూ పోతే నరసన్నపేట నియోజకవర్గంలో ప్రస్తుతం చాలా చెఱువులు రూపు కోల్పోయి బక్క చిక్కిపోయి, బలహీనమై పోయినాయి. రానున్న రోజుల్లో చెఱువులు,చెరువుగట్టులను పరిరక్షించక పోతే భావితరాల ప్రజలకు చెరువులను మ్యాపులలో మాత్రమే చూపించడానికి వీలవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నకిలీ జర్నలిస్టులే..!

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ విశాఖ డిఐజీ బాలకృష్ణ కు ఆదేశాలు జారీ చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా కొంతమంది నకిలీ, అర్హత లేని వర్కింగ్ జర్నలిస్టులతో జరుగుతున్న వీజేఎఫ్ ఎన్నికల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని నిరసన తెలిపారు. ఈ నిరసనలో 100 మందికి పైగా వివిధ ప్రత్రిక, టీ.వి ఛానల్స్ లో జర్నలిస్టులుగా పని చేస్తున్న పాత్రికేయులు పాల్గొన్నారు. జర్నలిస్టుల ఫోరంలో జరుగుతున్న అవకతవకలను ప్రశ్నింలేని పరిస్థితి ఉంటే ఇక జర్నలిస్టులుగా మేం సామాజిక సమస్యలపై ఏ విధంగా గళం ఎత్తగలమని అధికారులను ప్రశ్నించారు. దృష్ట శక్తులు నుండి సమాజాన్ని కాపాడే జర్నలిజం లోకి ద్రుష్ట శక్తులు చేరాయని వెంటనే వారిని తొలగించకపోతే ప్రజాస్వామ్యానికే పెను ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు వెంటనే చట్ట విరుద్ధంగా జరిపిస్తున్న వీజేఎఫ్ ఎన్నికలు నిలిపివేయాలని అధికారులను డిమాండ్ చేసారు. అంతే కాకుండా అర్హత లేని జర్నలిస్ట్ లను వీజేఎఫ్ లో చేర్చి వీజేఎఫ్ కున్న కోట్ల రూపాయలు ఆస్తిని కైవసం చేసుకోవడానికి కొంతమంది పన్నగం పన్నారని జర్నలిస్ట్ లు మండి పడ్డారు. రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్న వీజేఎఫ్ ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాన్ని తెలియజేస్తు, వీజేఎఫ్ లో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చాలని గతంలో మీకు వచ్చిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాటైన కమిటీల నివేదికలను బహిర్గతం చేయాలని విశాఖ అక్రియేటెడ్ జర్నలిస్టు డిమాండ్ చేశారు. ఓటరు జాబితా విడుదలైన రోజునే హడావుడిగా జారీ చేసిన వీజేఎఫ్ నోటిఫికేషన్ ను తక్షణమే రద్దు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియకు విరుద్ధంగా ఓటరు జాబితాపై సదరు లిస్టులో ఉన్నవారు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం లేకుండా అదే రోజున నోటిఫికేషన్ విడుదల కావడాన్నితాము తీవ్రంగా వ్యతిరేకించామన్నారు.

## రేపు విమ్స్ లో వైద్యుల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేసేందుకు శుక్రవారం వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూలకు ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 26 వైద్య పోస్టుల భర్తీకి అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులకు రూ.92,000 , సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ .1,60,000 వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని నేరుగా హాజరు కావలసిందిగా కోరారు.

ఖాళీల వివరాలు

అనస్తీషియా-6, న్యూరో సర్జరీ-2, న్యూరాలజీ-2, కార్డియాలజీ-2, సర్జికల్ ఆంకాలజీ-2, ఎమర్జెన్సీ మెడిసిన్-2, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)-2, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, మెడికల్ ఆంకాలజీ-1, ప్లాస్టిక్ సర్జరీ-1, ఎండోక్రైనాలజీ-1, పీడియాట్రిక్స్-1, జనరల్ మెడిసిన్-1, పల్మనాలజీ-1, ట్రాన్సిఫ్యూజన్ మెడిసిన్ లేదా పాతాలజీ-1 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## మంత్రి అమర్నాథ్ ను కలిసిన క్రికెటర్ అంబటి రాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన క్రికెటర్ అంబటి రాయుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంప్ కార్యాలయంలో అంబటి రాయుడు మంత్రితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం, తదితర అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో 68వ వార్డు వైసిపి ఇన్చార్జ్ గుడివాడ లతీష్, జడ్పిటిసి శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనాన్ని తప్పుతో పట్టిస్తున్న జనసేన

## పవన్ అజ్ఞాతవాసి.. మనోహర్ అజ్ఞానవాసి
## పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైనా విమర్శలు?
## పార్టీల మధ్య బ్రోకరిజం చేసే మనోహర్ అర్థం లేని ఆరోపణలు మానుకోవాలి



విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ : రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఒక పొలిటికల్ బ్రోకర్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్న విమర్శలు ఇకనైనా మానుకోవాలని జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ని ఉద్దేశించి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఘాటుగా హెచ్చరించారు. హిందూపూర్ లో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా భూముల కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వక్రీకరించి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలుపై మంత్రి అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. బుధవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపూర్ లో 350 ఎకరాల భూమిని క్విడ్ ప్రోకో కింద నియోజన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ కి కట్టపెట్టారంటూ మనోహర్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో సదర సంస్థకు పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం 350 ఎకరాల భూమి కేటాయించారని, అయితే ఆ సంస్థ యాజమాన్యం పవర్ ప్లాంట్ నిర్మాణం సాధ్యం కాదని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదించిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజన్ యాజమాన్యం సదరు భూమిని నిర్ణీత సమయానికి వినియోగంలోకి తీసుకు రాలేదంటూ ఆ కేటాయింపును రద్దు చేసిందని, దాంతో యాజమాన్యం కోర్టుకు వెళ్లిందని అమర్నాథ్ తెలియజేశారు. దాంతో నియోజన్ యాజమాన్యం కోర్టుకు వెళ్లిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలన్న ఆలోచనలతో నియోజన్ యాజమాన్యాన్ని సంప్రదించి కోర్టు కేసు విత్ డ్రా చేసుకోవాలని సూచించారని చెప్పారు. ఇప్పుడు ఆ భూములు అందుబాటులోకి వచ్చిందని దీనివలన అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దీనివలన నాదెండ్ల మనోహర్ కి ఏంటి ఇబ్బంది? అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా టైకూన్ సెంటర్లో హడావిడి సృష్టించి మనోహర్ అబాసుపాలయ్యాడని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. తెలంగాణ ఫలితాలు తర్వాత మనోహర్ అండ్ పార్టీకి మతిభ్రమించిందని, ప్రజల నుండి ఆ పార్టీకి మద్దతు లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. విశాఖపట్నం, కడప, విజయవాడ, అనంతపురం, కర్నూలు తదితర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి అమర్నాథ్ చెబుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో, జి ఎస్ డి పి లో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ర్యాంకింగ్ లో ఉందని తెలియజేశారు. ఈ ఏడాది మన రాష్ట్రం నుంచి సుమారు 1900 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోర్టులు, షిప్పింగ్ హార్బర్లు నిర్మిస్తున్నామని రామాయపట్నం పోర్టుకు నెల రోజుల్లో తొలి వెసల్ రాబోతుందని, కేవలం సంవత్సరంన్నర కాలంలో ఈ పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం జనసేన, తెలుగుదేశం పార్టీలకు ఇష్టం లేదని, నిరంతరం ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని అన్నారు. నాదెండ్ల మనోహర్ ఇట్లాంటి వ్యాఖ్యలు మానుకొని పార్టీల మధ్య బ్రోకరిజం చేసుకుంటూ తన పని తాను చేసుకోవాలని సూచించారు.

సమస్యకు పరిష్కారం చూపే వాడే నాయకుడు

ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ సమస్యకు పరిష్కారం చూపించింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని మంత్రి అమర్నాద్ స్పష్టం చేశారు. ఈ సమస్యను తాను వెలుగులోకి తీసుకు వచ్చానని పవన్ కళ్యాణ్ చెప్పుకుంటున్నారని... సమస్యను వెలుగులోకి తెస్తే సరిపోదు... దానికి పరిష్కారం చూపే వాడే నాయకుడు అని అమర్నాథ్ చెప్పారు. కిడ్నీ సమస్యను పరిష్కరించేందుకు కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ను, స్వచ్ఛమైన తాగునీరు ప్రాజెక్టును ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజమైన నాయకుడు నిరూపించుకున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రాజెక్టులకు తమ ప్రభుత్వమే శంకుస్థాపన చేయటమే కాకుండా, ప్రారంభోత్సవం కూడా చేస్తోందని, ఇది తమ నాయకుని చిత్తశుద్ధికి నిదర్శనమని అమర్నాథ్ అన్నారు. పలాసలో సుమారు 750 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు. పలాసలో ఇండస్ట్రియల్ పార్కు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని చేశారు.

**అన్ని ఆలోచించే జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటారు**

కాగా ఇటీవల రాష్ట్రంలోని 11 నియోజకవర్గాలకు చెందిన ఇన్చార్జిలను మార్చిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ జగన్ మోహన్ రెడ్డి అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 2024 ఎన్నికల్లో తిరిగి విజయం సాధించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎవరిపైనైనా కఠిన నిర్ణయాలు తీసుకున్నా, వారిని ఆయన దూరం చేసుకున్నట్టు కాదని ఆయన స్పష్టం చేశారు. తాను కూడా జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు అతీతుడను కానని పార్టీ గెలుపే మా అందరి ఆకాంక్షాన్ని అమర్నాథ్ స్పష్టం చేశారు. అందుకోసం పార్టీ జెండాలు మోస్తాం తప్ప, పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించబోమని ఆయన చెప్పారు. రానున్న కాలంలో మరిన్ని కఠిన నిర్ణయాలు ఉంటాయని, నాయకులు అందుకు సిద్ధంగా ఉండాలని అమర్నాథ్ చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటారని ఆయన ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా విశాఖపట్నం రైల్వే జోన్ కు రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించడం లేదని కేంద్ర మంత్రి చేసిన ప్రకటనలో నిజం లేదని, జోన్ ఏర్పాటు చేస్తామంటే 48 గంటల్లో భూమిని కేటాయిస్తామని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు

# యువగళం ను విజయవంతం చేయండి



ఆరిలోవ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 10 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈనెల 18, 20 తేదీలలో యువగళం ముగింపు కార్యక్రమం విజయవంతనికి కృషి చేయాలని వార్డు కమిటీ , నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కేతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ వీసం అప్పారావు,మహిళా అధ్యక్షురాలు కిల్లం పల్లి రమణి, వార్డు కమిటీ సభ్యులు పాల్గున్నారు.

# పార్టీ గెలుపుకు కలిసి పనిచేయాలి- వైవి సుబ్బారెడ్డి.

## పీ వీ సురేష్ తిరిగి వైసీపీ గూటికి



విశాఖపట్నం :సొంత గూటికి చేరిన వార్డు కార్పొరేటర్ పి వి సురేష్60 వ వార్డు కార్పొరేటర్,మాజీ స్టాండింగ్ సభ్యులు పీవీ సురేష్ గతంలో పార్టీ లో చిన్న చిన్న విభేదాలు వలన పార్టీకి దూరమయ్యారు. నియోజక వర్గ ఇంఛార్జి ప్రత్యేక చొరవతో మరల పి వి సురేష్ వైసీపీ గూటికి చేరారు.పీవీ సురేష్ మాట్లాడుతూ మరల నా యొక్క పునరాగామనానికి కృషిచేసిన నియోజక వర్గ ఇంఛార్జి ఆనంద్ కుమార్ కి పార్టీ పెద్దలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసి, మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు జగనన్న ఆశయాలను ఖచ్చితంగా క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలా శక్తి వంచన లేకుండా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆనంద్ అన్న గెలుపునకు కృషి చేస్తానని వైవి సుబ్బారెడ్డి మంత్రి అమర్నాథ్ సమక్షంలో పివి సురేష్ సంతోషం వ్యక్తం చేస్తూ,పార్టీ స్థానిక నాయకుల సమన్వయం చేసి గెలుపు కృషి చేసే విధంగా నా ప్రయత్నం ఖచ్చితంగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేశారు.

## ఈ నెల 18 వరకు పంట నష్టం నమోదు

**మాకవరపాలెం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఈ నెల 18 వరకు పంట నష్టం నమోదు చేస్తామని మాకవరపాలెం మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్, విఆర్వో, కార్యదర్శి కమిటీగా ప్రతి పంచాయతీలో పంట నష్టం నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఒ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

## ఈ నెల 15న మునగపాక పిఎసిఎస్ శతవసంతాల వార్షికోత్సవం



**మునగపాక, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:** మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం శత వసంతాల వార్షికోత్సవం ఈ నెల 15వ తేదీన జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ కోనపల్లి రామ్మోహన్రావు పర్సన్ ఆదారి గణేశ్వర రావు, కొయ్య వెంకట అప్పారావు చక్రం లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహకార సంఘం కమిషనర్ అహ్మద్ బాబు, అనకాపల్లి పాం ్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు కన్నబాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ పటం శెట్టి రవి సుభాష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘంలోని ఉత్తమ రైతులను ప్రోత్సహించడంతోపాటు, సంఘ అభివృద్ధికి సహకరించిన పలువురిని అభినందించే కార్యక్రమం కూడా జరుగుతుందని వారు తెలిపారు.

## శ్రీ గౌరమ్మ అనుపు మహోత్సవం



విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ :సింహాచలం గ్రామవాసులు ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ గౌరమ్మ అనుపు మహోత్సవం బుధవారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. గాంధీనగర్ లో గల ఆలయం నుంచి వందలాది మంది భక్తులు, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజా కార్యక్రమాల అనంతరం, అడవివరం, కాపు వీధి, రామాలయం, ప్రధాన రహదారులు మీదుగా, కోనేరు సమీపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగల అప్పారావు, కర్రి సీతారాం, పలువురు ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

# 9 వ వార్డు లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

## ఎమ్మెల్యే వెలగపూడి, వార్డు ఇంచార్జ్ బుడుమూరి




- ఆరిలోవ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ జీవీఎంసీ , తొమ్మిదో వార్డు హనుమంతువాక, రామాలయం వీధి లో 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్, వార్డు టిడిపి అధ్యక్షులు అక్కరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మాన్ ఫెస్టో లో ఉన్న అంశాలను రామాలయం వీధిలో ఇంటికి కి తిరిగి మహిళలలకు వివరించారు. తల్లికి వందనం పథకం లో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి ఒక్కొక్కరికి 15 వేలు , ఆడబిడ్డ నిధి పేరుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్లకు నెలకు 15 వేలు , దీపం పదకం లో ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడం, మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం పదకం ఇలా అనేక అంశాలను గూర్చి వివరించారు . ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి



దేవరాపల్లి, డిసెంబర్ 13 మేజర్‌న్యూస్ : మండలంలోని చినకోరాడ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి.టి.దోర డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో బుధవారం పర్యటించిన దొర మాట్లాడుతూ, వారం రోజుల క్రితం గ్రామంలోని త్రాగునీటి పథకం మరమ్మతులకు గురై గ్రామంలోని త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కిలోమీటర్ దూరంలో ఉన్న బోరు దగ్గర నుంచి త్రాగునీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే గిరిజన గ్రామానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించుకుంటే గిరిజన ఉద్యమం తప్పదని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు కాశీపురం విద్యార్థి



**దేవరాపల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్** :కేంద్ర మానవనరుల శాఖ ఆధ్వర్యంలో భీమిలి ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలలో సాంప్రదాయక ఆట బొమ్మల తయారీ పోటీలో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిబోయిన వరలక్ష్మి ప్రథమ స్థానం సాధించిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.బి.టి.సుందరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీ లలో అమరావతి లో జరిగే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపికైందని, అదే విధంగా కళా ఉత్సవ పోటీలలో బాగంగా జానపద పాటల పోటీలలో 9వ తరగతి చదువుతున్న కొరువాడ విజయ తృతీయ స్థానం సాధించిందని. ఈ విద్యార్థులను, ఇంచార్జ్ మండల విద్యా శాఖాధికారులు బి.పడాలదాసు, వి.ఉషారాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

## ప్రారంభమైన పంటల నష్టపరిహారం లెక్కింపు



వి మాడుగుల డిసెంబర్ 13 మేజర్ న్యూస్:మాడుగుల మండలంలోని మిచాంగ్ తుఫాన్ పంటల నష్టపరిహారాన్ని అధికారులు బుధవారం నుండి లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి, రైతు భరోసా సిబ్బంది కలిపి పంటల నష్టపరిహారం లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఒంటర్లా పాలెం, జాలంపల్లి ,ఎల్ పొన్నవోలు గ్రామాలలో వరి పంటలు నష్టపరిహారాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు, ఒంటర్ల పాలెం సర్పంచ్ అల్లాడు నాగేశ్వరరావు, మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావువీఆర్వో అప్పారావు రమణ లక్ష్మీ కుమార్ పంచాయతీ కార్యదర్శి కవిత జగన్నాథం వరహాల నాయుడు ఆర్.బి.కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు:

**అచ్యుతాపురం,డిసెంబర్ 13, మేజర్ న్యూస్:**:సినీ హీరో విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు స్థానిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. సుమారు 80 మంది దివ్యాంగుల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పీఎస్టీ పట్నాయక్, విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ చందు, రామన్నపాలెం చెందిన ధర్మిరెడ్డి రాము (వెంకీ) , గండిబోని రాజు, రాము హరిపాలెం, అనకాపల్లి , తిమ్మరాజుపేట గ్రామాలకు చెందిన ఫ్యాన్స్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు.

## అంగన్వాడీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంఘీభావం



రావికమతం డిసెంబర్ 13 మేజర్ న్యూస్: డిమాండ్ల పరిష్కారానికి నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగన్వాడిలకు బుధవారం తెలుగుదేశం పార్టీ సంఘీభావం తెలిపింది. పార్టీ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త బత్తుల తాతయ్య బాబు , మాజీ ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు, గొంప ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ , సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు కొసిరెడ్డి కృష్ణమూర్తి పులగాయల సత్యనారాయణ లు మండల కేంద్రం లో అంగన్వాడీల దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా తాతయ్య బాబు కే ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ అధికారంలోకొస్తే తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మడమ తిప్పారని ఎద్దేవా చేశారు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలు నేపథ్యంలో అంగన్వాడీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం ఒక పూట భోజనానికి మాత్రమే సరిపోతుంది ని ఆవేదన వ్యక్తం చేశారు అన్ స్కిల్డ్ లేబర్ కూడా ప్రస్తుతం 18నుంచి 20 వేల రూపాయలు వరకు కూలి గిట్టుబాటు అవుతున్న నేపథ్యంలో అంగన్వాడీల శ్రమ దోపిడి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు చాలీచాలని జీతం ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కు అనర్హులుగా నిర్ణయించడం పట్ల ఆక్షేపించారు అంగన్వాడి పోస్టుల భర్తీలో కూడా ప్రస్తుత ప్రభుత్వం చేతివాటం చూపిస్తుందని ఆరోపించారు ఈ ప్రభుత్వ పాలనలో నిరసన తెలపడం, ప్రశ్నించడం కూడా నేరంగా పరిగణించి కేసులు నమోదు చేస్తున్నరని అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలపడం పై కూడా తమపై కేసులు నమోదు చేయవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు అయినప్పటికీ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ధైర్యం చెప్పడానికి సాహసం చేసి ఇక్కడకు వచ్చామని వివరించారు . అధైర్యపడవద్దని రానున్న మూడు నెలల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా తమ నేత చంద్రబాబును ఒప్పిస్తామని వీరు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన నుంచి గంజి శ్రీను పాల్గొన్నారు .

# బీఆర్టీ కాలనీలోని శరవేగంగా కాలువల నిర్మాణం

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: మండలంలోని పిసినికాడ గ్రామ పంచాయతీ పరిధిలో గల బిఆర్టి కాలనీలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న ప్రధాన కాలువ పనులను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు బుధవారం పరిశీలించారు. అలాగే కాలనీలో ఉన్న గౌరీ పరమేశ్వరుల స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలవలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లేటి హైమా





శివాజీ, మాజీ ఎంపీటీసీ యల్లపు వెంకట రావు, పెంటకోట శ్రీనివాసరావు, సత్తిబాబు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు

**దుంబ్రగుడ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:-** ప్రభుత్వ నిర్లక్ష్యానికి శాంతియుత పోరాటాలు సరికాదని, దసల వారి ఆందోళనల ఉధృత్వాల తోనే సమస్యలు పరిష్కారం కాగలవని అందుకు ప్రతి ఒక్కరూ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోనబారికి పోతురాజు అంగన్వాడి కార్మికులకు పిలుపునిచ్చారు. అంగన్వాడి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు నాగమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె నిర్వహణ కార్యక్రమం బుధవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్మికులు చేపట్టిన సమ్మె కు హాజరైన జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు మాట్లాడుతూ ఎన్నికల సమయములో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారులు మొదలుకుని చూ లింత బాలింతల ఆరోగ్యాల మెరుగుకై అహర్నిశలు శ్రమిస్తూ వారి వారికి అవసరమైన పౌష్టికాహాలను అందిస్తూ సేవలు అందిస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు, టీచర్లకు హెల్పర్లకు వర్తించాల్సిన రాయితీలను కల్పించకుండా నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే



పరిష్కరించాలని లేనిపక్షంలో మండల స్థాయిలో ప్రారంభించిన సమ్మె అనంతరం జిల్లా రాష్ట్ర సయి వరకు ఆందోళన చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షురాలు కే కొండమ్మ, కార్యదర్శి సత్యవతి, జి పవిత్ర అంగన్వాడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గెడ్డలో దిగి విద్యార్థి మృతి



**దుంబ్రిగుడ డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:-** మండల కేంద్రం దుంబ్రిగుడలోని బొడబొడ గెడ్డలో దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయి విద్యార్థి మృతి చెందిన విషాదకర సంఘటన దీనికి సంబంధించి వివరాలు దుంబ్రిగుడ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆరో తగరతిలో విద్యనభ్యసిస్తున్న బురిడీ సంతోష్(12) అనే విద్యార్థి గెడ్డలో దిగి మృతి చెందారు. బాధిత విద్యార్థి బట్టలు ఉతుకుకోవడానికి స్నేహితులతో కలిసి వెళ్లారు గెడ్డలో లోతు ఉన్నట్లు గ్రహించని విద్యార్థి దిగి మునిగిపోయి మృతి చెందారు. స్మశాన వాటిక సమీపంలోని బొడబొడ గెడ్డలో బుధవారం ఉదయం స్థానికులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా, గెడ్డలో శవమై తేలిన బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పంచాయతీ సిబ్బందికి పోలీసులకు సమాచారాన్ని అందించారు. పంచాయతీ సిబ్బంది, పోలీసులు గెడ్డలో తేలియాడి ఉన్న బాధిత విద్యార్థి మృతదేహాన్ని వడ్డుకు చేర్చారు. అనంతరం విద్యార్థి మృతదేహంతో న్యాయం చేయాలని బాధిత కుటుంబీకులు పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. పోలీసులు, సంబంధితశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధిత విద్యార్థి కుటుంబీకులకు సర్దిచెప్పి పోలీసుల సాయంతో మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థి కుటుంబాన్ని అదుకోవాలి:

బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల బాధిత విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి పోతురాజు డిమాండ్ చేశారు విద్యార్థి మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని కుటుంబీకులను పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చేతికంది వచ్చిన విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబీకులు అన్ని రకాలుగా కోల్పోయారన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగ అధికారులు స్పందించి బాధిత విద్యార్థి మటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి నష్టపరిహారం చెల్లించి అదుకోవాలని ఆయన కోరారు.

# తగరంపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్

**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలో గల తగరంపూడి గ్రామ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద హాజరై మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచారు. గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజెప్పారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జంక్షన్ వద్ద దగ్గర వైఎస్ఆర్పిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి అప్పారావు, సచివాలయం కన్వీనర్ మొల్లి నాయుడు, వైస్ ఎంపీపీ అయితా ఆనంద రాము , వైఎస్సార్సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యన్నంశెట్టి శ్రీనివాస రావు, మెట్టపాలెం కర్రి బుజ్జి, యాదగిరి



రామచంద్ర రావు, రొంగలి శ్రీను, బోయిన శ్రీను, బోయిన రమణ,జిల్లా మహిళా వింగ్ జనరల్ కార్యదర్శి కొట్నాల పద్మ కుమారి, అనకాపల్లి మండల వైఎస్సార్సీపి మహిళ అధ్యక్షురాలు మరిపల్లి శోభా, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ పంచడి పద్మ, ఎన్ఎస్ లక్ష్మి, ఈఓపిఆర్డి కే ధర్మారావు,, వార్డు నంబర్ యాదగిరి బాబ్జీ, ఎంఎల్ఓ మణింద్ర, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, వార్డు మెంబర్లు, గృహ సారధులు, గ్రామ వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులపై పెండింగ్లో ఉన్న ఈ చలానాలను రద్దు చేయాలి.

### - ఏఐటీయూసీ ధర్నా.



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: ఆటో మోటార్ కార్మికులపై మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ చలానాలను రద్దుచేసి కార్మికుల్ని ఆదుకోవాలని బుదవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.యన్ భద్రం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని సాకు చూసి ఆటో మోటార్ కార్మికుల పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 21, 31 జీఓలను తీసుకొచ్చి గతంలో 100 రూపాయలు ఉన్న జరిమానాలు వేలల్లోనూ, వేలల్లో ఉన్న జరిమానాలు 10, 20 వేల వరకు పెంచి ఆటో కార్మికులను దోపిడీకి గురి చేయడం దుర్మార్గమన్నారు. బ్యాంకుల వద్ద, ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ వద్ద అప్పు సప్పు చేసుకొని ఆటోలను, మోటార్ వాహనాలను నడిపి జీవనం సాగిస్తున్న కార్మికులకు లైసెన్సు, రోడ్డు టాక్స్, ఫిట్నెస్ వంటి ట్యాక్సు కట్టలేక స్పేర్ పార్టు ధరలు విపరీతంగా పెరిగిపోవడం, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి బతుకు భారంగా మారుతున్న ఈ కార్మికులపై జరీమానాలు విధించడం అన్యాయం అన్నారు. ప్రధానంగా రోడ్లన్నీ తీవ్ర మరమ్మత్తులకు లోనై శిథిలావస్థకు చేరుకున్నాయనీ, ఎక్కడ రోడ్డుందో గుంతలు ఉన్నాయో తేలిక తరచూ ప్రమాదాలకు గురవుతూ వాహనాలు మరమ్మతుల పాలవుతున్నాయన్నారు. రోడ్డు టాక్స్ లు వసూలు చేస్తున్న రోడ్లు మరమ్మతు చేయక పోగా జరిమానాలు విధించడం వల్ల తమ ఆటో అమ్మినా బాకీ తీరదని వాహనదారులు వాపోయారన్నారు.ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ , వంట గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ఆటో కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మోటార్ కార్మికుల హానిచేసే 21, 31 జీవోలను రద్దు చేయాలని, నిత్యవసర వస్తువుల ధరలు అదుపులోకి తీసుకురావాలని, ఇల్లు లేని ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, జరిమానాలు విధించడం మానుకోవాలని నినాదాలు చేశారు. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగిన ధర్నాలో ఆటో కార్మికులు పెద్దింటి నాగేశ్వరరావు, మోహన్, రమణ బాబు, సూరిబాబు, పెంటారావు, శంకర్ పాల్గొనగా ఏఐటియుసి అనకాపల్లి అధ్యక్షులు శ్రీరామదాసు అబ్బులు, తాకాసి వెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావు, కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు పోటెత్తిన జనసందోహం.

యస్ రాయవరం,డిశంబర్13 మేజర్‌న్యూస్:యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. బుధవారం ఉదయం లోకేష్ విడిది చేసిన క్రిష్ గోకులం నుండి బయలుదేరిన లోకేష్ కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత,మాజీ ఎంపిపి వినోద్ రాజు నేతృత్వంలో లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్ర అడ్డురోడ్డు వచ్చేసరికి జంక్షన్ జనసంద్రమైంది.తిమ్మాపురం తెదేపా నాయకుడు కర్రి చంద్రశేఖర్ గజమాలతో లోకేష్ కు స్వాగతం పలికారు. మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన గీత కార్మికులు లోకేష్ కు తమ సమస్యలను వివరించారు. పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన విశ్వనాథశాస్త్రి వేద మంత్రాలతో లోకేష్ ను ఆశీర్వదించగా, ఫాస్టర్ ల బృందం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చెల్లాపురం నుండి వచ్చిన ముస్లిం సోదరులు నమాజు ద్వారా ఆశీస్సులు అందించారు. అన్ని వర్గాల ప్రజలను పలకరిస్తూ లోకేష్ కరచాలనం చేశారు. లోకేష్ ను చూసేందుకు ప్రజ్ఞ కాలేజ్ విద్యార్థినులు పెద్ద ఎత్తున రాగా వారితో సెల్ఫీ తీసుకుని వారిని ఆనంద పరిచారు. అనంతరం గోకులపాడు మీదుగా పెనుగొల్లు వద్ద మధ్యాహ్న భోజన విరామం చేశారు. ఈయన వెంట నాలుగు మండలాలకు చెందిన తెదేపా మండలశాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్ లాలం కాశీనాయుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నాయకులు బొడపాటి శివదత్ స్థానిక నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు శానాపతి బాబూరావు మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

సూర్య 17వ

# అనకాపల్లి-అల్లూరి

## బాధ్యత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పంపిణీ



**దేవరాపల్లి, డిసెంబర్ 13 మేజర్‌న్యూస్ :** దేవరాపల్లి గ్రామానికి చెందిన వాలేటి పాపారావు అనారోగ్యంతో మరణించారు.ఆయన కుటుంబ సభ్యులకు వైయస్సార్ భీమా పథకం కింద లక్ష రూపాయలు ఇవ్వనున్నారు. అంత్యక్రియలు నిమిత్తం కుమారుడు వాలేటి సురేష్ కు పదివేల రూపాయలను జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో శెట్టి బలిజి డైరెక్టర్ సిమ్మ అప్పన్న, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె



**వి మాడుగుల డిసెంబర్ 13 మేజర్‌న్యూస్:**తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సభ్యులు మండల కేంద్రమైన మాడుగులలో నిరవధిక సమ్మె బుధవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని ,మినీ సెంటర్ మెయిన్ సెంటర్లుగా మార్చాలని ,మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని ,సర్వీసులో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా



దేవరాపల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ ఈర్లే అనురాధ అన్నారు. గ్రామంలో ఆర్యవైశ్య సంఘం వారు ఆధ్వర్యంలో వన భోజన మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసవి మాతాకి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సతీమణి బూడి రమణమ్మ ,అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్పిపి ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు,వాలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి అడుగుజాడల్లో తనయుడు

### విశాఖ డైరీ డైరెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం



**చోడవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:**విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వెంకన్నపాలెం కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో పోలీ పాడ్యమి పురస్కరించుకొని అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పూర్వపు విశాఖ డైరీ డైరెక్టర్ క్రీ. శే, దాడి గంగరాజు ఆధ్వర్యంలో2016 నుండి ప్రతి ఏడాది కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆయన స్వర్గస్తులు అయిన అనంతరం గంగరాజు తనయులు విశాఖ డైరీ డైరెక్టర్ పవన్ కుమార్, మరో కుమారుడు సంతోష్, వారి కుటుంబ సభ్యులు, తాతలు, కృష్ణ, రవికుమార్ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. శివాలయంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం :

**అచ్యుతాపురం, డిసెంబర్ 13 మేజర్‌న్యూస్:**యలమంచిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రాంబిల్లి మండలం వెల్చూరు గ్రామానికి చెందిన సిరిదెల్ల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. యలమంచిలి స్థానిక గురప్ప కల్యాణమం డపంలో ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ముఖ్య అతిధి గా శాసన సభ్యులు కన్నబాబు రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సందర్బంగా ఆయన మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ కి 175 సీట్లు వచ్చి మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు జడ్పీటీసీ లు పలువురు సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.


మహా విశాఖ నగర పాలక సంస్థ

పబ్లిక్ నోటీసు

Rc.No. 916/2023/ACP-III/G1 Dt. 13-12-2023

మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు సత్యం జంక్షన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 30.00 మీటర్ల వెడల్పు గల సీతమ్మధార ప్రధాన రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలను అనుసరించి ప్రతిపాదిత 100' రోడ్డు సత్యం జంక్షన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు రేసపువానిపాలెం గ్రామంలోని సర్వే నెం. 8P, 9P, 10P, 12P, 13P, 14P, 39P 40P, 41P, 42P, 44P, 46P, 47P, 48P, 49P, 50P మరియు మద్దిలపాలెం గ్రామంలోని సర్వే నెం.2P, 3P రహదారి అభివృద్ధి ప్రణాళిక (RDP) No. 14/2023/ACP-III/GVMC ఆమోదించియున్నారు.ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 30మీ. జి.ఓ. ఎం. ఎస్. నెం.136, తేది. 08.11.2021. ఈ కార్యాలయము తరపున ప్రస్తుతము 24 మీ. (80 అడుగులు) రహదారి అభివృద్ధి చేయుచున్నారు మరియు ప్రభుత్వము వారు నూతనముగా జారీచేసిన Govt Memo.No.2250050/M2/2023, dt. 30.10.2023 ప్రకారము సీతమ్మధార ప్రధాన రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చుటకుగాను సంబంధిత జాబితాను జి.వి.యమ్.సి. ప్రధాన కార్యాలయము నందు, జోన్-3, ఆశీలమెట్ట జోనల్ కార్యాలయమునందు ప్రదర్శించడమైనది మరియు జి.వి.యమ్.సి. వెబ్ సైట్ నందు పొందుపరచడమైనది.

కావున ఈ జాబితా ప్రతి నందు ఎటువంటి అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల జి.వి.యమ్.సి. ద్వారా వెలువడిన ఈ నోటిఫికేషన్ తేది నుండి 15 రోజులలోపు జి.వి.యమ్.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేని యెడల నిబంధనల ప్రకారం జాబితాను ఆమోదించబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.యమ్.సి.

## ముందుగా గుర్తిస్తేనే ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స అవకాశాలు

విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతోంది, ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన ఆందోళన కరమైన ధోరణిని ప్రతిబింబిస్తుందని హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్‌కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీడాక్టర్ శ్రీకాంత్ దిక్కల అన్నారు. పొగాకు నమలటం , ధూమపానం యొక్క అధిక ప్రాబల్యం, ఇండోర్ వాయు కాలుష్య ప్రభావానికి గురికావడం పర్యావరణ కాలుష్య కారకాలతో సహా అనేక అంశాలు పెరుగుతున్న కేసులకు దోహదం చేస్తున్నాయన్నారు. ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి, అవగాహన, నివారణ ముందస్తుగా గుర్తించడం వంటి సమగ్ర విధానం అవసరం అన్నారు.చికిత్సలో ఇటీవలి పురోగతులు ఈ వినాశకరమైన వ్యాధితో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశను అందించాయని, టార్గెటెడ్ చికిత్సల నుండి ఇమ్యునోథెరపీ వరకు, ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స యొక్క తీరు వేగంగా మారుతోందన్నారు.ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్సలో సంచలనాత్మక పరిణామాలలో ఒకటి టార్గెటెడ్ థెరపీ లు పెరుగుతుండటం లో కనిపిస్తుందనీ, ఈ చికిత్సలు క్యాన్సర్ కణాల పెరుగుదల మరియు పురోగతికి సంబంధించిన నిర్దిష్ట అణువులను నాశనం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నాయనీ చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్‌కి రూ.50 లక్షల సహాయాన్ని అందించిన టీవీఎస్ మోటర్ కంపెనీ

విశాఖపట్నం: భారతదేశంలోని మూడవ అతిపెద్ద ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ మోటర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో విపత్తు సహాయక చర్యలకు రూ. 50 లక్షల విరాళాన్ని అందించింది. ఈ చురుకైన చర్య కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావాన్ని మరియు సంక్షోభ సమయాల్లో కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన విపత్తు వల్ల ప్రతికూలంగా ప్రభావితమైన వారికి తక్షణ సహాయం మరియు పునరావాసం అందించడానికి ఈ నిధులు వినియోగించబడతాయి. టీవీఎస్ మోటర్ కంపెనీ పరిస్థితి యొక్క ఆవశ్యకతను గుర్తించింది మరియు బాధిత జనాభా ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించడంలో తమ వంతు పాత్ర పోషించాలని నిశ్చయించుకుంది.టీవీఎస్ మోటర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు, కంపెనీ వైఖరిని స్పష్టం చేస్తూ, "ఆపద సమయంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో తమ మద్దతు మరియు సహాయాన్ని అందించడానికి కార్పొరేట్ సంస్థలు సమిష్టి బాధ్యత వహిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బాధిత వర్గాలను ఆదుకోవడంలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మా సహకారం తోడ్పడనుంది" అని అన్నారు. ఆర్థిక సహకారంతో పాటు, వనరులను ప్రభావవంతమైన రీతిలో ప్రజలకు చేరువ చేయటానికి నిర్ధారించడానికి టీవీఎస్ మోటర్ కంపెనీ స్థానిక అధికారులు మరియు ప్రసిద్ధ ఉపశమన సంస్థలతో కలిసి తమ ప్రయత్నాలను చేయనుంది . ఈ సహకార ప్రయత్నం అవసరమైన వారికి సహాయాన్ని వేగవంతం చేయడం మరియు పునర్నిర్మాణ ప్రక్రియను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు

## చట్టవ్యాతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - టౌన్ సీఐ గణేష్



నర్సీపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వ హించిన వారిపై కఠిన చర్యలు తప్పవని నర్సీపట్నం టౌన్ సీఐ నమ్మి గణేష్ హెచ్చరించారు. నర్సీపట్నం టౌన్ స్టేషన్ పరిధిలో అబీద్ సెంటర్ జీసీసీ పెట్రోల్ బంక్ వద్ద పేకాట నిర్వహిస్తున్న వారిపై సీఐ తన సిబ్బందితో దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పేకాట నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.720లు స్వాధీనం చేసుకున్నారు. ఇటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన వారు, అలాగే అసాంఘిక కర్యకలాపాలు సాగించిన వారి సమాచారం తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచుతామని సీఐ ఈ సందర్భంగా తెలిపారు.

## చూచుకొండ గ్రామం నుంచి బయలుదేరిన ఎం.వి.ఆర్ ఉచిత తీర్థయాత్ర బస్సు



మునగపాక, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున నిత్య తీర్థయాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా ఎలమంచిలి నియోజవర్గం మునగపాక మండలం చూచుకొండ గ్రామం నుండి ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్ర బస్ బయలుదేరింది.దీనిలో భాగంగా స్థానిక భక్తులతో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనములకు బస్ లు బయలు దేరాయి. ఈ యాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం పూట అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనం సదుపాయంతో పాటు రాత్రి వేళకి కూడా అల్పాహారం ను సమకూర్చినారు. దానికి తోడు ఎక్కడికక్కడ తాగు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూలమాలవేసి శాలువా కప్పి ఎం.వి.ఆర్ ను గ్రామస్తు లంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం



మాకవరపాలెం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన పెదపల్లి సాయి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషయాన్ని లోకేష్ దృష్టికి తీసుకురాగా బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నిధుల నుండి 2లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు లోకేష్ ప్రకటించారు. అదే విధంగా బాధిత కుటుంబంలో ఉన్న మరొక ఆడపిల్ల వివాహ ఖర్చుల బాధ్యతను భరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రమాదానికి కారకులైన మరణ ధృవపత్రం జారీలో ఇబ్బందులు సృష్టించిన ప్రతీ ఒక్కరిపై తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా రేషన్ కార్డుదారులకు క్రిస్మస్ కానుక

మునగపాక, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: గతంలో క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ పండుగలకు పండగ కానుకలను తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చేది. ఈ ప్రభుత్వంలో పండగ కానుకలు ఇవ్వకపోగా క్రిస్మస్ సందర్భంగా అరబుపాలెం రేషన్ డిపోలో కార్డుదారులకు పంచదార ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. 6 పాలెం రేషన్ డిపో నెంబర్ 8లో సుమారు 700 రేషన్ కార్డులు ఉన్నాయి. 700 కుటుంబాలకు ఈ రేషన్ అందకపోవడంతో వారంతా తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇదేవిధంగా రేషన్ డిపో నెంబర్ 9 ఒంగోలు పేటలో కూడా పంచదార రేషన్ కార్డులపై సరఫరా చేయలేదు. ఈ రెండు డిపోల్లో ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా పంచదార సరఫరా చేసిందా లేదా పంచదార ఉష్ కాకి అయిపోయిందా అని రేషన్ కార్డు దారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల తాసిల్దార్ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## దిగు బడులు నిర్ధారించేందుకు పంట కోత ప్రయోగాలు

### - కె.వి.కె శాస్త్రవేత్త జి అమృత వీన



గరుగుబిల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: మండలంలోని నందివానివలస గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసా యం ద్వారా పండించే వరి పంట కోత ప్రయోగాలను గొళ్ళు అన్నపూర్ణ రైతు క్షేత్రంలో చేప ట్టారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా గత నాలుగు సంవత్స రాల నుంచి క్రమం తప్పకుండా పీ.ఎం.డీ.ఎస్ నవధాన్యాలను వేసిన వరి పంటలో 5లి5 లో(ఐదు మీటర్ల పొడవు ఐదు మీటర్ల వెడల్పుతో) పంట కోత ప్రయోగంలో12.900కేజీలు దిగుబడి వచ్చిందన్నారు. అదే విధంగా ఎకరాకు 2090 కేజీలు దిగుబడి వచ్చిందన్నారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసా యం చేయడం ద్వారా ప్రకృతికి మరియు సకల జీవరాశులకు ఉపయుక్తంగా ఉంటుం దని,ప్రకృతి వ్యవసాయం చేస్తు న్న భూమిపై నడిచినచో స్పాంజ్ వలె మెత్తగా ఉంటుం దని, రసాయనిక వ్యవసాయం చేస్తున్న భూమిలో నడిచిన గరుకుగా ఉంటుందన్నా రు.భూమిలోని మేలు చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెందు తాయని ,ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల సూక్ష్మ ,స్థూల పోషకాలు లభించడం వలన రైతులకు దిగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు.రైతులు పెట్టుబడులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకునే విధంగా, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలన్నా రు.రైతులు కృషి విజ్ఞాన కేంద్రం మరియుఏ పీ సిఎన్ ఎఫ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు దిగుబడి ఆశాజ నకంగా ఉంటుంద న్నారు.జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డి.పి. యం) పి షణ్ముఖరాజు మాట్లాడుతూ ఆకుకూరలు ,కాయగూర లు,తీగ జాతులు, వరిపొలం గట్లపై వేసుకోవడం వల్ల రైతు లకు పౌష్టికాహారం లభించడం తో పాటు ఆదాయం లభిస్తుం దని ప్రధాన పంటకు రక్షణ కలుగు తుందన్నారు.రబీ సీజన్లో ఆరుతడి పంటలైన పెసలు, మినుములు, ఉల వలు, కొమ్ముశెనగలు,వేరుశ నగ మొదలగు పంటలు వేసుకో వడంవలన పంట మార్పిడి విధానం పాటించడంతోపాటు భూమిని సారవంతం చేసుకోవడం జరుగు తుందన్నా రు.జిల్లాలోని 15 మండలాల పరిధిలోని రైతులు ఈ విధంగా చేసేటట్లు కార్యకర్తలు అందుబా టులో ఉండాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో ఎన్ ఎఫ్ ఎ జి అన్నపూర్ణ, రైతులు జి లత,జి త్రినాథ , బి సరోజిని,ఎం జగదీశ్వరి, రమణమ్మ, నాగమ ణి ,రామకృష్ణ పాల్గొన్నారు.

# తోటపల్లిలో ఘనంగా పోలిపాడ్యమి

### - గోవింద నామ స్మరణతో మార్మోగినతోటపల్లి
### - అర్ధరాత్రి నుంచే తోటపల్లికి పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు
### - ఏర్పాట్లు చేసిన దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ, ఈవో సూర్యనారాయణలు



గరుగుబిల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్రలో చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం గోవిందనామస్మ రణతో మార్మోగింది. బుధవా రం పోలి పాడ్యమి సందర్భ ముగా మంగళవారం అర్ధరాత్రి నుంచే తోటపల్లికి పలు ప్రాంతా ల నుంచి భక్తులు చేరుకు న్నారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం ముగిసిన అనం తరం పవిత్ర నాగావళి నది ఒడ్డున దేవస్థానం అధికారులు పోలిపాడ్యమి కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరు గు తోంది. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయము నుంచి శ్రీ స్వామి వారిని పల్లకిలో నాగావళి నదీ తీరమునకు ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. తదుపరి ఆలయ అర్చకులు వివిఅప్పలాచా ర్యులు అధ్వర్యంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్య నారాయణ ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్య నారాయణలు నాగవలి నదికి నదిహారతి ఇచ్చారు. అనం తరం ఆలయం నందు హోమా ములు నిర్వహించారు.అదే విధముగా భక్తులు అధిక సంఖ్యలో నాగవలి నదిలోస్నా నములు ఆచరించి అరటితె ప్పలపై దీపాలను ఉంచి నదిలో వది చిపట్టారు.అనంతరం శ్రీవెంక టేశ్వరస్వామిని దర్శించుకు న్నారు.చింతల బెలగాముకు చెందిన దాతలు పొడుగు సంజీ వరావు,కల్యాణి దంపతులు సహాయ సహకారా లతో ఉచిత ప్రసాద వితరణ (పులిహోర మరియు శనగల ప్రసాదం ) కార్యక్రమం జరిగింది. ట్రైనీ డీఎస్పీ అజీజ్ అధ్వర్యం లో బందోబస్తు ఏర్పాటుచే శారు.ఫైర్ సిబ్బంది నదీ తీర మునందు బందోబస్తు నిర్వ హించారు. భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా ఆలయ కార్యనిర్వ హణాధికారి వివి సూర్యనా రాయణ తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమములో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు మార్కొండ మురళి నాయుడు, పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు గ్రామీణ డాక్ సేవక్స్ నిరవధిక సమ్మె



గొలుగొండ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏ ఎల్ పురం పోస్టల్ కార్యాలయం ఎదురుగా గ్రామీణ డాక్ సేవక్స్ బుధవారం రెండో రోజు కూడా నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలాశాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరారు. 8గంటల పని భారం కల్పించాలని, అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పసగడుగుల ప్రసాద్, పి.కృష్ణ, గజరాజు, షణ్ముక్, చిన్నబ్బాయి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి



నర్సీపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: ప్రతిఒక్కరు రక్తదానాన్ని చేసి ఎదుట వారి ప్రాణాలను కాపాడేందుకు దోహదపడవచ్చునని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ నాయకులు విద్యార్థి, యువజన నిరుద్యోగ సమస్యలపై పోరాటంతో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం అనేది ఇంకొకరికి ప్రాణం పోయడమన్నది ప్రతిఒక్కరు గుర్తెరగాలన్నారు. ఇటువంటి శిబిరాల ద్వారా కొంతమందికి ప్రాణాలు కాపాడటానికి కారకులు అవుతారన్నారు. ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని రక్తదానం చేయడం ఆరోగ్యగానికి మంచిదని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మాదిరిగానే ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి మరికొంతమంది ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ శిబిరానికి వంద మంది రక్తదాతలు రాగా వారిలో 26మందికి మాత్రమే రక్తం తీసుకోవడానికి అర్హత దక్కింది. కార్యక్రమంలో ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎన్‌రమణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గీత కృష్ణ, ఎం.రమణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.శివాజీ, ఆసుపత్రి డాక్టర్ అపర్ణ, సిబ్బంది వెంకటేష్, ప్రసాద్, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మణికంఠ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి బొత్సను కలిసిన కోలగట్ల



విజయనగరం బ్యూరో, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విజయవాడ మంత్రి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల బొత్స సత్యనారాయణ కు శస్త్ర చికిత్స జరిగి ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆయనను పరామర్శించిన కోలగట్ల కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

## సిసిఎస్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఆత్మకూరు సత్యనారాయణ



విజయనగరం క్రైమ్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: విజయనగరం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఆత్మకూరి సత్యనారాయణ డిసెంబరు 13న బాధ్యతలు చేపట్టారు. విజయనగరం సిసిఎస్ లో పని చేసే ఇన్స్పెక్టర్ ఎం.బుచ్చిరాజును అనకా పల్లి జిల్లా అచ్చుతాపురం అర్బన్ పోలీసు స్టేషనుకు ఇటీవల విశాఖప ట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ బదిలీ చేసి, ఆయన స్థానంలో జి.మాడుగుల సిఐగా పనిచేస్తున్న ఆత్మకూరి సత్యనారాయణను నియమించారు. ఆత్మకూరి సత్యనారా యణ 2004 బ్యాచ్ ఎస్ఐ గా పోలీసుశాఖలో చేరారు. అనంతరం 2021లో ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ ఉన్నతిని పొంది, జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సమర్థ వంతంగా పని చేసి, ప్రజలు, ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. సీసీఎస్ లో బాధ్యతలు చేపట్టిన తరువాత సిఐ సత్యనారాయణ జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ గారు ఆయనకు నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. అనంత రం, అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గార్ని కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ - జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నేరాల నియంత్రణకు, చోరీ కేసులో ఛేదనకు కృషి చేస్తానన్నారు.

## శివాలయంలో చిన్న శ్రీను పూజలు



మెంటాడ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: నేడు కార్తీకమాసం ఆఖరి రోజు పోలి పాడ్యమి పురస్కరించుకొని మెంటాడ మండలం జయతి గ్రామంలో పురాతన శివాలయములో పరమేశ్వరునికి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) , వారి కుమార్తె శ్రీమతి మజ్జి సిరి సహస్ర బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకట రమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ కనకల రఘు రామారా వు, జడ్పిటిసి ప్రతినిధి రత్నాకర్, మెంటాడ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయపల్లి రామారావు,వైస్ ఎంపీపీలు ఈశ్వరరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన అంగన్వాడీలు నిరసన



గొలుగొండ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బుధవారం అంగన్వాడీలు రెండో రోజు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలని, ప్రమోషన్ వయస్సు 50కి పెంచాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మోనూ చార్జీలు పెంచాలన్నారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మంగతాయి, మండల కమిటీ అధ్యక్షురాలు భ్రమరాంబ, రైతు సంఘం జిల్లా నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి, సిఐటియు నాయకులు, నాతవరం, గొలుగొండ మండలాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పల్లపు ఆనందపురంలో 10 కోట్లతో అభివృద్ధి

### - జగనన్న ప్రభుత్వాన్ని అందుకే బలపరచాలి
### - ఎమ్మెల్యే కన్నబాబు రాజు



మునగపాక, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: పల్లపు ఆనందపురం సచివాలయ పరిధిలో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఇలాగే ప్రతి గ్రామంలోనూ కూడా అభివృద్ధి పనులు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. పల్లపు ఆనం దపురం సచివాలయంలో బుధవారం జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ఎందుకు గెలిపిం చాలంటే కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో జరిగిన అభివృద్ధి పనులు జాబి తాను ఏర్పాటు చేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ మండల కన్వీనర్ ఆదారి గణపతి అచ్చియ్య నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోంబాబు, సర్పంచ్ కర్రీ అప్పయ్యమ్మ, ఎంపిటిసికర్రీసంజీవి, కర్రీ వెంకట సత్యనారాయణ, అల్లవరపు రమణబాబు, సచివాలయం మండల కన్వీనర్ పొలిమేర గణేష్, పిల్లి అప్పారావు, ఎంపీడీవో మన్మధరావు, ఈ ఓ పి ఆర్ డి వెంకటలక్ష్మి, బొద్దపు శ్రీరామ్మూర్తి, వరహాలు,

## వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సమావేశం లో పాల్గొన్న అవనాపు విక్రమ్



విజయనగరం టౌన్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం బుధవారం విజయవాడ లో జరిగింది. ఈ సమావేశం లో యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జోనల్ ఇంఛార్జ్ లు,రాష్ట్ర కమిటి సభ్యులు,జిల్లా యువజన అధ్యక్షులు,యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల రెండవ రోజు సమ్మె

### - మండల కేంద్రంలో భారీ ర్యాలీ -సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెకొన సాగిస్తాం



గరుగుబిల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్: అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా రెండ వ రోజైనా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మె జయప్రదం అయింది.ఈమేర కు అంగన్వాడీ వర్కర్లు,హెల్ప ర్లు తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు.ఈసందర్భంగా సిఐటి యు నాయకులు బి వి రమ ణ ,వై మన్మధరావు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి జ్యోతి తదితరులు మాట్లాడుతూ అంగన్వా డీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుం దని విమర్శించారు.అంగన్వా డీల సమస్యలపై ఇప్పటికే అనేక దఫాలుగా అధికా రులకు విజ్ఞప్తులు చేసినా పట్టించు కోవడంలేదన్నారు.అంగన్వాడీలను బెదిరిం పులకు పాల్పడ దం సరైన విధానం కాదని తెలిపారు.ఇప్పటికైనా అంగ న్వాడీల సమస్యలను సామర స్యంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాల న్నారు.అంగన్వాడిలు నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త సమ్మెను విఫలం చేసేందుకు ప్రభు త్వం చేపడుతున్న చర్యలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్టు నాయకులు సిహెచ్ గౌరమ్మ,ఎం సావిత్రి, పద్మావతి, సరస్వతి, సిఐటియు మండల కార్యదర్శి దాసరి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

